రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

నాగర్‌కర్నూల్‌లో పోలీసులగౌ రవవం దనంస్వీకరిస్తున్నకలె క్టర్, ఎస్పీ

ఘనంగా గణతంత్ర దినత్సోవం

కొల్లాపూర్, జనవరి 26 : 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొల్లాపూర్ పట్టణంతోపాటు, మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో జాతీయజెండాలు రెపరెపలాడాయి. మండలంలోని పలు విద్యాసంస్థల విద్యార్థులు వేకువజామున పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. పట్టణంలో ని ఆయా కార్యాలయాల వద్ద అంబేద్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద ఆర్డీవో నాగరాజు, తాసీల్దార్ కా ర్యాలయంలో డిప్యూటీ తాసీల్దార్ విష్ణువర్ధన్‌రావు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజయ్య, పోలీస్ స్టేషన్‌లో సీఐ యాలాద్రి, ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు జాతీయజెండాను ఎగురవేశారు. అటవీశాఖ కార్యాలయంలో రేంజర్ శరత్‌చంద్రారె డ్డి, ఎంపీడీవో ఆఫీస్‌లో ఇన్‌చార్జి ఎంపీపీ భోజ్యానాయక్, ప్రభుత్వ దవాఖాన వద్ద సూపరింటెండెంట్ శ్రీనివాస్, పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్, ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో వైస్ ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్ త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. అదేవిధంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ తదితర పార్టీలు, ప్రజా సంఘాల కార్యాలయాల వద్ద కూడా జాతీయజెండాను ఎగురవేశారు.

బీఆర్ఎస్ కార్యాలయంలో..

నాగర్‌కర్నూల్, జనవరి 26 : జిల్లా కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర వేడుకలను పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్ముల చిత్రపటాలకు గువ్వల పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. తెలంగాణ తల్లికి నివాళులర్పించారు. విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. అదేవిధంగా జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి, మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పన, నాయకులు నాగం శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధికి పాటుపడుదాం : కలెక్టర్

నాగర్‌కర్నూల్, జనవరి 26 : జిల్లా అభివృద్ధికి అంకిత భావంతో పాటుపడుతున్నట్లు కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన మువ్వన్నెల జెండాను ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో కలిసి ఎగురవేశారు. అనంతరం పోలీసులతో గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం సమాన అవకాశాలు దక్కాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలను సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తెలకపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రుద్రనేత్ర పాటకు నృత్య ప్రదర్శన చేసి మొదటి బహుమతిని గెలుపొందగా, చారగొండ విశ్వశాంతి హైస్కూల్ విద్యార్థులు భగభగ మండే పాటకు ప్రదర్శన ఇచ్చి రెండవ బహుమతిని, ఐనోలు గురుకుల పాఠశాల విద్యార్థులు జగతి సిగలో జాబిలమ్మ పాటకు మూడో బహుమతి పొందారు. అనంతరం నిర్వహించిన శకటాల ప్రదర్శనలో మిషన్ భగీరథ మొదటి, డీఆర్‌డీఏ రెండవ బహుమతి, అటవీశాఖ వారు మూడో బహుమతిని పొందారు. అనంతరం వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించినందుకుగాను 140 మంది అధికారులు, ఉద్యోగులు, సర్పంచులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు, అదనపు ఎస్పీ రామేశ్వర్, ఎమ్మెల్యేలు కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి, వంశీకృష్ణలతో కలిసి అధికారులు పరిశీలించారు.

సంక్షేమం అట్టడుగు వర్గాలకు చేరాలి : ఎమ్మెల్యే

కల్వకుర్తి, కల్వకుర్తి రూరల్ జనవరి 26 : భారత స్వాతంత్ర, సంక్షేమ ఫలాలు అట్టడుగు వర్గాలకు చేరేవిధంగా ఐక్యమత్యంతో ముందుకు సాగుదామని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తిలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కశిరెడ్డి క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగువవేశారు. మహనీయుల పోరాటాల ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, పేదప్రజల సంక్షేమం కోసం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్యాలయం, లయన్స్‌క్లబ్, వాసవీక్లబ్‌తో పాటు వివిధ పార్టీ కార్యాలయాలు, ఎంపీడీవో, తాసీల్దార్, ఎంఈవో, ఇంజినీరింగ్, ప్రభుత్వాసుపత్రి, ఆర్డీవో కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల వద్ద గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీలకు చెందిన నాయకులు, పాల్గొన్నారు. కాగా జిల్లా సమీకృత కార్యాలయంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు, ఏవో చంద్రశేఖర్ జెండాను ఎగురవేశారు.

వెల్దండలో ..

వెల్దండ జనవరి 26 : మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో, రాజకీయ పార్టీలు, యువజన సంఘాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల వద్ద గణతంత్రం దినోత్సవం సందర్భంగా జాతీయజెండాలను ఎగురవేశారు. వెల్దండ పంచాయతీ వద్ద సర్పంచ్ భూపతిరెడ్డి, సీఐ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌లో సీఐ సోమనర్సయ్య, ఎస్ఐ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలోఎంపీపీ విజయ, పశువైద్య కేంద్రంలో డాక్టర్ శ్యాంసుందర్, పీఏసీసీఎస్‌లో చైర్మన్ భాస్కర్‌రావు, ఏవో కార్యాలయం వద్ద మంజుల, విద్యుత్ కార్యాలయం వద్ద ఏఈ సూర్యనాయక్, తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ రవికుమార్ జాతీయ జెండాలు ఎగురవేశారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, జనవరి 26 : మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో గణతంత్ర వేడుకలకు ఘనంగా జరుపుకొన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై బండారి సురేశ్, మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీవో రా మయ్య, పీహెచ్‌సీ వద్ద మండల వైద్యాధికారి చంద్రశేఖర్, రెవెన్యూ కార్యాలయం ఎదుట తాసీల్దార్ హిమబిందు జెండాఎగురవేశారు.

బిజినేపల్లి మండలంలో..

బిజినేపల్లి, జనవరి 26 : మండలంలోని తాసీల్దార్, ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, నవోదయ పాఠశాలల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, సింగిల్ విండో చైర్మన్ బాలరాజుగౌడ్, వి జయ్, తాసీల్దార్ శ్రీరాములు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట మండలంలో..

తిమ్మాజిపేట, జనవరి 26 : తిమ్మాజిపేట మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, అలాగే రాజకీయ పార్టీలు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, కో అప్షన్ సభ్యులు రజాక్ పాల్గొన్నారు.

తాడూరు మండలంలో..

తాడూరు, జనవరి 26 : మండలంలోని ఆయా గ్రామాల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్, ఏపీఎం తిరుపతయ్య, ఎస్సై మహేశ్ పాల్గొన్నారు.

వంగూరు మండలంలో..

వంగూరు, జనవరి 26 : మండలంలోని వివిధ గ్రామాల్లో గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలో అన్ని కార్యాలయాలు, పాఠశాలల వద్ద జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎస్సై కురుమూర్తి, ఎంఈవో శంకర్‌నాయక్ నేతలు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, జనవరి 26 : మండలంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలు, కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. పెద్దకొత్తపల్లి జెడ్పీ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న కూర బాలు విద్యార్థి అంతర్జాతీయ కరాటే పోటీల్లో పాల్గొనేందుకు నేపాల్‌కు వెళ్తున్న సందర్భంగా రూ.50 వేల నగదును ఎంపీపీ ప్రతాప్‌గౌడ్ తదితరులు అందజేశారు.

కోడేరులో..

కోడేరు, జనవరి 26 : మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకొన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద విద్యా సంస్థ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఎంపీపీ కార్యాలయం వద్ద ఎంపీడీవో బాలచంద్ర సుజన్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై శేఖర్‌రెడ్డి, రెవెన్యూ కార్యాలయం వద్ద తాసీల్దార్ సైదులు, పంచాయతీ వద్ద సర్పంచ్ వెంకటస్వామి, పీఏసీసీఎస్ వద్ద చైర్మన్ చిన్నారెడ్డి, కస్తూర్బా వద్ద ఎస్వో నాగమణి, అంబేద్కర్ విగ్రహం వద్ద నాగశేషయ్యతోపాటు పలు పాఠశాలల వద్ద హెచ్ఎంలు జెండాను ఎగురవేశారు.

ఊర్కొండ మండలంలో..

ఊర్కొండ, జనవరి 26 : మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రాధ జంగయ్య జాతీయజెండాను ఎగురవేశారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ చిన్నకిష్టప్ప, జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అచ్చంపేట మండలంలో..

అచ్చంపేట టౌన్, అచ్చంపేట రూరల్, జనవరి 26 : అచ్చంపేటలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రభాతభేరి అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు, డా.బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, జనవరి 26:

అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో హెచ్ఎంలు మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో ఎంపీపీలు శ్రీనివాసులు, బిక్యానాయక్, వైస్ ఎంపీపీ ప్రణిత పాల్గొన్నారు.

తెలకపల్లి మండలంలో..

తెలకపల్లి, జనవరి 26: మండలంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలతోపాటు విద్యాసంస్థలతో జాతీయ జెండాను ఎగురవేశారు.

బల్మూరు మండలంలో..

బల్మూరు, జనవరి 26: మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీఎస్ వద్ద ఎస్సై శేఖర్‌రెడ్డి, మండల కార్యాలయం వద్ద తాసీల్దార్ సలీ మొద్దిన్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ అరుణ, విండో కార్యాలయం వద్ద నర్సయ్య, బాణాల, చెంచుగూడెం ఆశ్రమ పాఠశాల వద్ద రాంలాల్, ఉస్సేన్, జీపీల వద్ద సర్పంచులు ఉన్నా రు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మి, ఎంపీటీసీలు ఆంజనేయులు, ఐకేపీల దగర రాజు, చిట్టెమ్మ, అధికారులు ఎంపీడీవో దేవన్న పాల్గొన్నారు.

ఉప్పునుంతల మండలంలో..

ఉప్పునుంతల, జనవరి 26: ఉప్పునుంతల మండలంలో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాసీల్దార్ కార్యాలయం వద్ద తాసీల్దార్ తబితారాణి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో లక్ష్మణ్‌రావు, గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ సరిత, సింగిల్‌విండో వద్ద చైర్మన్ భూపాల్‌రావు, ఐకేపీ వద్ద ఏపీఎం సైదులు, వివిధ కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులు జెండాలను ఎగరవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

లింగాల మండలంలో..

లింగాల, జనవరి 26: మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్సై శ్రీనివాస్, తాసీల్దార్ కార్యాలయంపై తాసీల్దార్ ఉమ, ఎంపీడీవో కార్యాలయంపై ఎంపీపీ లింగమ్మ, సింగిల్‌విండో కార్యాలయంపై చైర్మన్ హన్మంత్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్ఎం శేఖర్, పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ కోనేటి తిర్పతయ్య, ఆయా పంచాయతీలలో సర్పంచులు, కార్యదర్శులు జాతీయ జెండాను ఎగరవేశారు.

స్టాళ్లనుప రిశీలిస్తున్నకలె క్టర్, ఎస్పీ, అధికారులు

పరేడ్‌గ్రౌండ్‌లో నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు రాజేశ్‌రెడ్డి,వం శీకృష్ణ

స్వాతంత్ర్యస మరయోధురాలినిస న్మానిస్తున్నకలె క్టర్, ఎస్పీ

వంగూరు తాసీల్దార్ కార్యాలయంలో..

మొదటి బహుమతి పొందిన మిషన్ భగీరథ శకటం

లింగాల సింగిల్ విండో కార్యాలయంలో..

బిజినేపల్లి : ఎంపీడీవో కార్యాలయంలో...

కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..

కల్వకుర్తిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్మన్

తాడూరు : జెండావిష్కరణచేస్తున్నఎం పీడీవోగం గమోహన్

ఉప్పునుంతల తాసీల్దార్ కార్యాలయంలో..

వెల్దండ సీఐ కార్యాలయంలో..

అమ్రాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో..

కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయంలో...

పెంట్లవెల్లిః తాసీల్దార్‌కా ర్యాలయంలో..

ఊర్కొండ ఎంపీడీవో కార్యాలయంలో...

తిమ్మాజిపేటలోనిబీఆ ర్ఎస్‌కా ర్యాలయంలో..

పెద్దకొత్తపల్లి: ముష్టిపల్లి ప్రాథమిక పాఠశాలలో చిన్నారుల వేషధారణ

బల్మూరు తాసీల్దార్ కార్యాలయం వద్ద ..

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నేను శ్రీ వడ్ల శ్రీను తండ్రి బుచ్చయ్య, వయస్సు 37 సం॥లు, వృత్తి : వ్యవసాయము, నివాసము ఇప్పపహాడ్ గ్రామము, ఊర్కొండ మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా వాస్తవ్యులు స్వార్జితం కింద సంపాదించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఎవరికైన ఆక్షేపణలు గాని ఆరోపణలు గాని ఉన్న యెడల 3 రోజుల లోపు సంప్రదించగలరు, లేనివో ఈ ఆస్తి ఎటువంటి వివాదాలు లేనిదిగా పరిగణించి మా క్రయింటు ముందుకు సాగుతారు.

Schedule of the property: All that the house No.1-47/B, admeasuring 275 Sq.Yds built up area of 220 Sq.fts Ground Floor, situated at Ward No.3, Ippapahad Village, Urkonda Mandal, Nagarkurnool Dist., **Boundaries: East:** Colony Road, **West:** Chilveru Jangaiah House, **North:** Colony Road, **South:** Colony Road.

బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. సెల్: 9849415189

విస్తృతంగా రెడ్‌క్రాస్ సేవలు

నాగర్‌కర్నూల్ టౌన్, జనవరి 26 : రెడ్‌క్రాస్ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలని సొసైటీ జిల్లా సెక్రెటరీ రమేశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని కొల్లాపూర్ చౌరస్తాలోని భవన సముదాయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్ భవన నిర్మాణ పనులు పూర్తి కోసం ఫండ్స్ సేకరణ, జూనియర్, యూత్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంచేలా కార్యక్రమాల నిర్వహణ, విద్యార్థి దశలోనే ప్రతి విద్యార్థికి సీపీఆర్ ట్రైనింగ్ అందించాలనే పలు విషయాలపై చర్చించినట్లు తెలిపారు. సమావేశంలో ట్రెజరర్ రాధాకృష్ణ, వైస్ చైర్మన్ శ్రీధర్ ఉన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

నాగర్‌కర్నూల్ టౌన్, జనవరి 26 : ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అలవలంబిస్తున్న కార్మిక, ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని శుక్రవారం టౌన్ హమాలీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాస్కర్ పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం

వెల్దండ, జనవరి 26 : మండలంలోని పోతెపల్లి హనుమాన్ ఆలయానికి సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్ రూ.30 వేలు విరాళం ప్రకటించారు. గ్రామ సర్పంచ్ వెంకటమ్మ శుక్రవారం మండల కేంద్రంలో నగదును అందజేశారు.

రేషన్ బియ్యం పట్టివేత

పెద్దకొత్తపల్లి, జనవరి 26: మండలంలోని మరికల్ గ్రామానికి చెందిన భద్రయ్య నాలుగు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి తరలిస్తుండగా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, పోలీసులు పట్టుకున్నారు. అక్రమంగా బియ్యాన్ని తరలిస్తున్న భద్రయ్యపై కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. అదేవిధంగా బాచారం స్టేజీ సమీపంలో బుధవారం మధ్యరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో బాధితుడు అంజి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

తెలంగాణ భవన్‌కు బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్

వెల్దండ జనవరి 26 : హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం జరిగిన నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థాయి సోషల్ మీడియా విస్తృతస్థాయి సమావేశానికి మండలం నుంచి బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగిలియాదగిరి, మండల సోషల్‌మీడియా కన్వీనర్ గుత్తి బాలకృష్ణ, నాయకులు ఆర్‌కేగౌడ్, ఏకుల శ్రీను, గోరటి దశరథం, శివ తదితరులు తరలివెళ్లారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజులను కలిసి చర్చించారు.

మాజీ ఎమ్మెల్యే ఆర్థికసాయం

ఊర్కొండ, జనవరి 26 : కార్యకర్త కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆర్థికసాయం అందజేశారు. మండలంలోని అమ్మపల్లితండాలో బీఆర్ఎస్ కార్యకర్త దేవేందర్ భార్య కొద్ది రొజుల క్రితం మృతిచెందింది. శుక్రవారం యూత్‌వింగ్ అధ్యక్షుడు శేఖర్‌యాదవ్ ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వెంటనే వారి కుటుంబానికి రూ.10వేలు పంపించారు. వారితో పాటు రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు జనార్దన్‌రెడ్డి రూ.5వేలు, శేఖర్‌యాదవ్ 5వేలు, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు గిరినాయక్, సర్పంచ్ రాజయ్య, శ్రీను, గోపి తదితరులు పాల్గొన్నారు.

మూగజీవుల కోసం నీటితొట్లు ఏర్పాటు

అమ్రాబాద్, జనవరి 26: మండలంలోని మన్ననూర్‌లో ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూగజీవాల దాహం తీర్చడానికి నీటితొట్లను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అభివృద్ధి అధికారి లింగస్వామి మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో నిర్మించామన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అం తయ్య, రైతులు నిరంజన్, మల్లయ్య, కృష్ణయ్య, రామనాదం, శ్రీరాములు పాల్గొన్నారు.

సైదులు బాబాదర్గాను దర్శించుకున్న గువ్వల అమల

అమ్రాబాద్, జనవరి 26: పదర మండలంలోని వంకేశ్వరంలోని సైదులు బాబా దర్గాను జీబీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్ గువ్వల అమల శుక్రవారం దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, దర్గా పెద్దలతో ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఆమెతో పాటు పదర మండల బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాబా దర్గాలో ప్రార్థన చేస్తున్న గువ్వల అమల

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు వితరణ

లింగాల, జనవరి 26: మండలంలోని జీలుగుపల్లి తండా పాఠశాలలో శుక్రవారం తండా వాసి అయిన బిక్యానాయక్ తన మనవడు పుట్టిన రోజును పురస్కరించుకొని విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. అలాగే మండలంలోని పద్మన్నపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో దాదాపు 40మంది విద్యార్థులకు ఎక్కాల పుస్తకం, ఇంగ్లిష్ పుస్తకాన్ని చాందిబాయి రాజు దంపతులు వితరణ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUSINESS OFFER
★Profit! Profit! Profit! కల్వకుర్తిలో రూ. 15 లక్షలు పెట్టుబడి పెట్టండి, 605 గజాల ప్లాట్ మీ సొంతం చేసుకోండి & 15 లక్షలు క్యాష్‌బ్యాక్ పొందండి. సంప్ర: 9880005588.
NT-319806

PLOT FOR SALE
★కల్వకుర్తి మున్సిపల్ లిమిట్స్‌లో 605 గజాల ప్లాట్ కేవలం రూ. 10 లక్షలు మాత్రమే మరియు ప్రతినెలా Rs. 10,000/- క్యాష్‌బ్యాక్ పొందండి. సంప్ర: 9880005588.
NT-319807

HOUSE FOR SALE
★అప్పన్నపల్లి ఫోర్డ్ షోరూం వెనకాల మెయిన్ రోడ్డుకు దగ్గర్లో 30 ఫీట్ రోడ్డు గల ఈస్ట్ 100 గజాలు మరియు వెస్ట్ ఫేస్ 165 గజాలు, 180 గజాలు కొత్త ఇండ్లు అమ్మకానికి కలవు. సంప్ర: 99492 07569, 95428 99989.
NT-MBNR

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.